# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 205 | సోమవారం 16-12-2024 | పేజీలు : 8 | వెల-6


## 2027లోనే ఎన్నికలు.. అందరూ సిద్ధంగా ఉండాలి

### వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి




ఎమ్మిగనూరు పల్లె వెలుగు ప్రతినిధి

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి జమిలి ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల్లో భాగంగా 2027లోనే ఎన్నికలు వస్తాయని, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. విశాఖ నగరంలో వైసీపీ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు.

రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని, అసెంబ్లీ, ఎంపీ స్థానాలు పెరుగుతాయని అన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తారని వెల్లడించారు. గత ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఓడిపోయామన్న ఆందోళన అవసరం లేదని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.

## జమిలీ ఎన్నికలపై కేంద్రం యూటర్న్..!



జమిలి ఎన్నికల బిల్లుపై కేంద్రం అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఈనెల 16న లోక్ సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లులు తీసుకురావడానికి కేంద్రం సిద్ధమైంది. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులకు ఈనెల 12న కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

-మిగతా2లో

## మహారాష్ట్రలో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం...

ఇటీవలే ముగిసిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

అధికారం నిలబెట్టుకున్న మహాయుతి కూటమి

132 స్థానాలతో అతిపెద్ద పార్టీగా బీజేపీ

ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్

బీజేపీకి 19 మంత్రి పదవులు

బీజేపీకి హోంశాఖ, రెవెన్యూ శాఖ



మహారాష్ట్రలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. బీజేపీ-శివసేన-ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి ఘనవిజయం సాధించి అధికారం నిలబెట్టుకుంది. ఈసారి బీజేపీ (132) అత్యధిక స్థానాలు గెలుచుకున్న అతి పెద్ద పార్టీగా అవతరించింది. శివసేన (షిండే వర్గం) 57 స్థానాలు, ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) 41 స్థానాలల్లో గెలిచాయి.

ఎక్కువ స్థానాల ఆధారంగా ఈసారి బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అయ్యారు. శివసేన అధినేత ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ డిప్యూటీ సీఎం పోస్టులు చేపట్టారు. వీరు ఇటీవలే ప్రమాణ స్వీకారం చేశారు.

కాగా, నేడు మిగతా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది.

-మిగతా2లో


## ఏపీలో పొట్టి శ్రీరాములు పేరుతో యూనివర్సిటి

నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి

ఆత్మార్పణ దినం పేరిట విజయవాడలో కార్యక్రమం

హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

వివరాలు 2లో



## గంటల్లో జైలు – బెయిలు !



-చట్టానికి దగ్గర చుట్టాలు డబ్బున్నోళ్ళు

-ఇవన్నీ పేదోళ్ళకు మినహాయింపు

-చట్టమా? నీకు శతకోటి "దండా"లు

హైదరాబాద్ ప్రతినిధి / డిసెంబర్ 15 (పల్లె వెలుగు ) :

బెయిల్ కు అర్హత ఉండి కూడా, విడిపించే వారు లేక లక్షలాది మంది జైళ్ళలో ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారు. చట్టమా? నీకు శతకోటి "దండా"లు.

ధనం, పరపతి, హోదా, కులం, మతం, ప్రాంతం, ఉన్నత స్థానం, అధికారం%ొా% ఇవన్నీ చట్టానికి దగ్గర చుట్టాలు. ఇవేవీ లేనివాళ్ళు మట్టిలో కొట్టుకుపోవలసిందే.

దేశంలోని కోర్టుల్లో 4.5 కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయి. అయినా సరే, అల్లు అర్జున్ విషయంలో కోర్టులు వేగవంతంగా/యమ స్పీడుగా పని చేశాయి. ఒక కోర్టు 15 రోజుల రిమాండ్ వేస్తే, ఆ వెంటనే మరో కోర్టు బెయిల్ ఇచ్చేసింది. కోర్టే కాదు, పోలీసు వ్యవస్థ కూడా వేగవంతంగా/జెట్ స్పీడులో పని చేసింది.

## పవన్ కల్యాణ్ కు పెళ్లి కార్డు అందించిన పీవీ సింధు

త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న పీవీ సింధు

వ్యాపారవేత్త వెంకట దత్తసాయితో ఈ నెల 22న వివాహం

నేడు మంగళగిరిలోని పవన్ క్యాంపు కార్యాలయానికి తండ్రితో కలిసి విచ్చేసిన సింధు

2లో



ఇండియన్ బ్యాడ్మింటన్ క్వీన్ పీవీ సింధు మరి కొన్ని రోజుల్లో పెళ్లిపీటలు ఎక్కబోతోంది. వ్యాపారవేత్త వెంకట దత్తసాయితో పీవీ సింధు వివాహం డిసెంబరు 22న రాజస్థాన్ లో జరగనుంది. కొన్నిరోజుల కిందటే సింధు, వెంకట దత్తసాయి నిశ్చితార్థం జరిగింది. ఈ నేపథ్యంలో,

## అమ్మ ఆకలి ఘోష !

నడిరోడ్డుపై ఉన్న వృద్ధురాలు

పట్టించుకోని కొడుకులు

చలికి వణుకుతూ నడిరోడ్డుపై నరకం

గ్రామస్థులు పెట్టే భోజనంతోనే కడుపు నింపుకుంటున్న తల్లి

వృద్ధాప్యంలో కుటుంబ సభ్యుల ఆసరా కరువై ఓ వృద్ధురాలు నడిరోడ్డుపై బతుకీడుస్తోంది. చలికి వణుకుతూ దీనావస్థలో కొట్టుమిట్టాడుతోంది. అందిన సమాచారం మేరకు.. కొమరోలు మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల వెంకట లక్ష్మమ్మ (75)కు ముగ్గురు కుమారులు ఉన్నారు.



-మిగతా2లో

## ప్రధాని ప్రసంగం బోర్ కొట్టిందంటూ ప్రియాంక సెటైర్

రెండు పీరియడ్లు మ్యాథ్స్ క్లాసే విన్నట్లు ఉందంటూ ఎద్దేవా

ఒక్క కొత్త విషయమూ మోదీ ప్రస్తావించలేదని విమర్శ

అమిత్ షా తల పట్టుకున్నాడన్న ప్రియాంకా గాంధీ

వివరాలు 2లో



# ఏపీలో పొట్టి శ్రీరాములు పేరుతో యూనివర్సిటీ..

ఇవాళ (డిసెంబరు 15) అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి. ఈ నేపథ్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమం ఏర్పాటు చేయగా... సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందరరేగా చంద్రబాబు ప్రసంగిస్తూ... త్వరలోనే ఏపీలో పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. గతంలో తాము నెల్లూరు జిల్లా పేరును పొట్టి శ్రీరాములు జిల్లాగా మార్చామని తెలిపారు. పొట్టి శ్రీరాములు స్వగ్రామంలో అభివ ృద్ధి పనులు చేపట్టామని వివరించారు.

నాడు పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానంతో భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణకు బీజం పడిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆ మహనీయుడి ప్రాణ త్యాగంతోనే తెలుగు రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. సంకల్ప సిద్ధి కోసం ప్రాణాలను సైతం త్యజించిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని చంద్రబాబు కొనియాడారు.

పొట్టి శ్రీరాములు సూార్తిని రాష్ట్రం మొత్తం నింపాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారని వివరించారు.

## న్యాయశాఖ మంత్రికి ఘనంగా సన్మానం చేసిన టిడిపి లీగల్ సెల్ నాయకులు

**నంద్యాల ప్రతినిధి:- డిసెంబర్ 16 పల్లె వెలుగు**

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు గాను, ఆ తీర్మానం అమలయ్యే విధంగా క ృషి చేస్తున్న న్యాయ శాఖ మంత్రి శ్రీ ఎన్ ఎండి ఫరూక్ ని ఈరోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో లీగల్ సెల్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు , ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి శ్రీనివాస బట్టు, కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి కృష?మూర్తి, బిజెపి న్యాయ విభాగం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, జనసేన లీగల్ సెల్ నాయకులు సురేష్, కర్నూలు జిల్లా టిడిపి లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్వి ప్రసాద్, జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు హరినాథ్ చౌదరి , నంద్యాల జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఎస్ఎన్ రాజేశ్వర్ రెడ్డి , నంద్యాల పార్లమెంట్ సభ్యులు అనీఫ్ , గణేష్ సింగ్ ,కార్యదర్శి మహబూబ్ బాషా, మద్దీస్, లీగల్ సెల్ నాయకులుశాంత కుమార్ మంజునాథ్,అయ్య స్వామి, త్రివిక్రమ్, టిప్పు సుల్తాన్ ఎం రఫీ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు జగదీష్ కుమార్ మాట్లాడుతూ దీరకాలికంగా రాయలసీమ వాసుల కలగా మిగిలిన హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర?యం తీసుకుందని దీనికి రాయలసీమ ప్రాంత న్యాయవాదులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ త్వరగా



ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా న్యాయశాఖ మంత్రిని కోరడమైనది.

## వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్




**నంద్యాల జిల్లా బ్యూరో :- డిసెంబర్ 16 పల్లె వెలుగు**

నంద్యాల స్థానిక టిడిపి కార్యాలయం రాజ్ టాకీస్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతన్నను అనేక కష్టాలకు గురిచేసిన జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు రైతన్న పేరుతో వారు ఉనికిని చాటుకోవడం కోసం ధర్నాలు చేపట్టడం చాలా విడ్డూరంగా ఉందన్నారు . అదేవిధంగా అధికారంలో ఉన్న నాడు ఇండ్ల పట్టాల పేరుతో అసైన్డ్ భూములు చట్టానికి విరుద్ధంగా నిరుపేద రైతుల భూములను బలవంతంగా లాగేసుకొని రైతన్నల కడుపు కొట్టిన జగన్మోహన్ రెడ్డి కి వైఎస్ఆర్సిపి నాయకులకు నేడు రైతన్న గుర్తుకురావడం మీ అవకాశవాద కుట్రపూరిత రాజకీయ విధానాలకు నిదర్శనం అని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఎద్దేవ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలులోకి తీసుకువచ్చి రాష్ట్రంలోని రైతన్న భూముల పైన రైతన్నకు హక్కు లేకుండా ప్రయత్నం చేసిన జగన్మోహన్ రెడ్డి నేడు రైతన్న అంటూ రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ కార్యక్రమాలు నిర్వహించే విధానాన్ని ప్రజలు గమనిస్తున్న సంగతి కూడా తెలుసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు సిగ్గు శరం లేకుండా రైతులకు అన్యాయం జరిగిందంటూ ర్యాలీలు చేయడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఐదేళ్ల అధికారంలో అహంకారపూరితముగా నియంత పాలన కొనసాగించి రైతులను అణగదొక్కి వారికి తీవ్ర అన్యాయం చేశారు. మీవైసీపీ పాలనలో రైతులకు అన్యాయం చేసి రైతుల కోసం ర్యాలీలు చేసి వారిని గురించి మాట్లాడడానికి వైసిపి నాయకులకు సిగ్గుండాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆగ్రహించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పిన వైకాపా నాయకుల ధోరణి మారలేదని ఆయన అన్నారు. వైకాపా ఆధ్వర్యంలో ఎక్కడ ర్యాలీ జరిగిన అక్కడ పసుపు నీళ్లతో శుద్ధి చేస్తామని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అంచలవారిగా ప్రజలకు ఏమి చేయాలో అన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలుసుకోకుండా మీరు ర్యాలీలు చేయడం సిగ్గుగా ఉందన్నారు.

# ఉత్తరాంధ్ర వైసీపీలో అందరూ బయటకే !

ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఒక్క బొత్స మాత్రమే నాలుగైదు రోజులకు ఓ సారి ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వాన్ని పొగుడుతున్నాడో..తిడున్నాడో తెలియకుండా మాట్లాడి వెళ్లిపోతున్నారు. మిగిలిన వారు కుదిరితే రాజీనామా లేకపోతే సైలెంట్ అన్న ఫార్ములాకు కట్టుబడిపోయారు. ఉత్తరాంధ్రలో ఏ నియోజకవర్గంలో చూసినా కూటమి అభ్యర్థులకు యాభై వేలకుపైగా మెజార్టీ వచ్చింది. పవన్, టీడీపీ కలిస్తే ఎలా ఉంటుందో వారికి అర్థమయింది. జగన్ చేసిన నిర్వాకాలతో ఇప్పుడల్లా ఆయనకు సానుభూతి వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదని నిర?యానికి వచ్చారు.

తాజాగా అవంతి శ్రీనివాస్ రాజీనామా చేశారు. ధర్మాన దగ్గర నుంచి సీనియర్ నేతలంతా సైలెంట్ అయిపోయారు. వారు పార్టీలోనే ఉంటున్నారు..కానీ చడీ చప్పుడూ అయితే లేదు. వైసీపీలోనే ఉంటూ ఎదురు చూపులు చూస్తున్నారు. వేరే పార్టీలలోకి వెళ్లిపోవడానికి ఉన్న పార్టీ నుంచే రాజకీయం చేసుకుంటున్నారు. పార్టీతో పట్టనట్లుగా ఉంటున్న వారు, బయటకు వెళ్తే స్పష్టత వస్తుంది. కానీ అలా చేయడంలేదు. వైసీపీ నేతలుగా ఉంటూనే రాజకీయ రాయబేరాలు చేసుకుంటు న్నారని అంటున్నారు.

ఇటీవల కాలంలో ఉత్తరాంధ్రలోని పార్టీ నాయకులకు కబురు పంపుతోంది. పార్టీలో ఉంటే పదవులు ఇస్తామని, మళ్లీ చురుకుగా పనిచేయాలని కోరుతోంది. కానీ ఎవరూ స్పందించడంలేదు. మూడు ఉమ్మడి జిల్లాలలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో చాలా చోట్ల సరైన నేతలు లేరు. సీనియర్లు ఏదైనా నిర?యం తీసుకుంటే దానికి అనుగుణంగా పార్టీ కూడా తమదైన నిర?యాలు ప్రకటించాలని చూస్తోంది. కానీ వారు మంచి ఫ్లాట్ ఫాం దొరికేదాకా కదిలేలా లేరు.



## సయ్యద్ నశీర్ అహమ్మద్ కు “జాతీయ సమైక్యతా పురస్కారం”

**అనంతపురం జిల్లా బ్యూరో :- పెనుగొండ బీ- డిసెంబర్ 16పల్లె వెలుగు**

అనంతపురం జిల్లాలోని చారిత్రక పెనుగొండ పట్టణంలో పెనుగొండ దర్గా పీఠాధిపతి తాజుద్దీన్ బాబా అధ్యక్షతన జరిగిన “జాతీయ సమగ్రత - సమైక్యత - ఐక్యత” సదస్సులో సీనియర్ జర్నలిస్ట్, చరిత్ర పరిశోధకులు, స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొన్న ముస్లిం పోరాట యోధులు గ్రంధాల రచయిత సయ్యద్ నజీర్ అహమ్మద్ కు “జాతీయ సమైక్యతా పురస్కారం” ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారా ల సలహాదారులు అహమ్మద్ షరీఫ్ చేతుల మీదుగా అందుకున్నారు. జంపని ఆస్థానా అధినేత చూ నిజాముద్దీన్, వివిధ రాష్ట్రాల పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## జమిలి ఎన్నికలపై కేంద్రం యూటర్న్..!

ఆ బిల్లులను లోక్ సభ బిజినెస్ జాబితాలో కూడా పొందుపర్చారు. కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ బిల్లు పెడతారని కేంద్రం పేర్కొంది. అయితే, తాజాగా రివైజ్డ్ చేసిన లోక్ సభ బిజినెస్ లో జమిలి ఎన్నికల బిల్లులు లేవని తెలుస్తోంది. శుక్రవారం (ఈనెల 20)తో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో శీతాకాల సమావేశాల్లో బిల్లులు పెట్టడంపై సందిగ్ధత నెలకొంది.

### మహారాష్ట్రలో కొత్త మంత్రుల
## ప్రమాణ స్వీకారం...

నాగపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. కీలక శాఖలను బీజేపీ తన వద్దే ఉంచుకుంది. బీజేపీకి హోంశాఖ, రెవెన్యూ శాఖలు లభించాయి. ఎన్సీపీకి ఆర్థికశాఖ, శివసేనకు రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు దక్కాయి.

మొత్తమ్మీద, గెలిచిన ఎమ్మెల్యేల దామాషా ప్రకారం బీజేపీకి 19 మంత్రి పదవులు దక్కగా... శివసేనకు 12, ఎన్సీపీకి 9 మంత్రి పదవులు కేటాయించారు.

## అమ్మ ఆకలి ఘోష!

భర్త ఆరేళ్ల క్రితం మ ృతి చెందారు. కుటుంబ ఆస్తులను కుమారులు పంచుకున్నారు. ఈమె కోసం ఎకరం పొలం, చిన్న పూరిపాక కేటాయించారు. ప్రభుత్వ పింఛన్ వస్తుండడంతో దాన్ని ఇప్పటి వరకు కుమారులే తీసుకుంటూ తలా కొన్నాళ్లు భోజనం పెట్టారు. ఇప్పుడు వయసు పైబడటంతో ఆలనాపాలనా చూడడానికి కుటుంబ అవసరం వచ్చింది. అయితే ముగ్గురు కుమారులు కొమరోలు చుట్టుపక్కల గ్రామాల్లోనే స్థిరపడినా ఆమెను నిర్లక్ష్యం చేశారు. ఉన్న పూరి పాక కూడా శిథిలం కావడంతో ఆమె రోడ్డుపైకి వచ్చింది. 20 రోజులుగా ఎముకలు కొరికే చలిలో రోడ్డుపై వ ృద్ధురాలు ఉండడం గ్రామస్థులను సైతం కలచివేసింది. ఆమె దుస్థితిపై కుమారులకు సమాచారం ఇచ్చినా వారి నుంచి సరైన స్పందన రాలేదని తెలిసింది. దీంతో ఆమె ఆకలి అన్నప్పుడు గ్రామస్థులే ఆమెకు భోజనం అందిస్తున్నారు.

## గంటల్లో జైలు - బెయిలు!

అల్లు అర్జున్ కోసం వందలాది పోలీసులు, వందలాది ప్రభుత్వ సిబ్బంది, రాష్ట్రంలోనే రెండు పెద్ద కోర్టులు ఈరోజు మొత్తం పని చేశాయి. అల్లు అర్జున్ కి ఇచ్చిన ఈ సమయంలో సగం సమయం ఇచ్చినా దేశంలోని కోర్టుల్లో అన్ని కోట్ల కేసులు పెండింగులో ఉండేవి కావు.

అందుకే...చట్టమా నీకు శతకోటి వందనాలు

## ప్రధాని ప్రసంగం బోర్ కొట్టిందంటూ ప్రియాంక సెటైర్

లోక్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం స్కూలులో లెక్కల పీరియడ్ లాగా బోర్ కొట్టిందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సెటైర్ వేశారు. మ్యాథ్స్ సర్ వరుసగా రెండు పీరియడ్లు తీసుకుంటే పిల్లలు ఎలా ఫీలవుతారో తాను కూడా అలాగే ఫీలయ్యానని చెప్పారు. తనకు మాత్రమే కాదు బీజేపీ సీనియర్లకూ అలాగే అనిపించినట్లు ఉందనేందుకు మోదీ ప్రసంగించే సమయంలో వారి హావాభావాలే నిదర్శనమని అన్నారు. ఓవైపు మోదీ ప్రసంగిస్తుండగా అమిత్ షా తలపట్టుకున్నాడని, నడ్డా చేతులు నలుపుకుంటూ కూర్చున్నాడని, పీయూష్ గోయెల్ నిద్ర పోయారని ఆరోపించారు.

సభలో తొలిసారి ప్రధాని ప్రసంగం వింటుండడంతో ఆయన ఏదైనా కొత్త విషయం చెబుతారని తాను ఆసక్తిగా ఎదురుచూసినట్లు ప్రియాంకా గాంధీ చెప్పారు. అయితే, దాదాపు రెండు గంటల పాటు సాగిన సుదీర్ఘ ప్రసంగంలో మోదీ ఒక్క కొత్త విషయం కానీ, ఒక్క మంచి విషయం కానీ చెప్పలేదని విమర్శించారు. కాగా, ప్రధాని మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కేసీ వేణుగోపాల్ కూడా విమర్శలు గుప్పించారు. మోదీ తన స్పీచ్ లో వాట్సాప్ యూనివర్సిటీ సిగ్గుపడే రీతిలో పలు అబద్ధాలు చెప్పారని ఆరోపించారు.

### పవన్ కల్యాణ్ కు
## పెళ్లి కార్డు అందించిన పీవీ సింధు

తన పెళ్లికి రావాలంటూ సింధు ప్రముఖులను స్వయంగా కలుస్తూ ఆహ్వానిస్తోంది.

నేడు, పీవీ సింధు, ఆమె తండ్రి వెంకటరమణ మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. సింధు... పవన్ కల్యాణ్ కు పెళ్లి పత్రిక అందించి తన పెళ్లికి రావాలంటూ ఆహ్వానించింది. ఈ సందరరేగా సింధుకు పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవన్... సింధు, ఆమె తండ్రి వెంకటరమణతో కాసేపు ముచ్చటించారు.

## రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అనంతపురంలో నంద్యాల కవులకు సన్మానం

**అనంతపురం జిల్లా బ్యూరో :-డిసెంబర్ 16పల్లె వెలుగు**




రాయలసీమ సాంస్క ృతిక వేదిక ఆధ్వర్యంలో అనంతపురంలోని ఎస్ ఎస్ బి ఎన్ కాలేజీలో ఆదివారం నిర్వహించిన రాయలసీమ మహాకవి సమ్మేళనంలో నంద్యాల పట్టణ కవులు (1)అన్య శ్రీనివాసరెడ్డి( 2)కొప్పుల ప్రసాద్( 3)నీలం వెంకటేశ్వర్లు (4)నరేంద్ర( 5)శేషపని (6)మధుసూదన్ (7)మహబూబ్ బాషా (8)ముర్తుజ తదితరులు కవితలు వినిపించారు రాయలసీమ కవులను స్మరిస్తూ రాయలసీమ రత్నాలు అనే అంశంపై మహాకవి సమ్మేళనంలో నంద్యాల కవులు ప్రశంసలు అందుకున్నారు.

# మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలి

**గుమ్మా బాల నాగయ్య, జిల్లా కమిటి సభ్యులు**

**జిల్లా 14వ మహాసభలో తీర్మానం**

**మార్కాపురం ప్రతినిధి :-డిసెంబర్ 16 పల్లె వెలుగు** ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా మార్కాపురం, కనిగిరి రెవిన్యూ డివిజన్స్ ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని గతంలో వెనుకబడిన పాత రాయలసీమ జిల్లా అయినటువంటి కర్నూలు జిల్లా నుంచి కొంత భాగం, నెల్లూరు జిల్లా నుండి కొంత భాగం పశ్చిమ ప్రకాశం ప్రాంతంగా ఉన్నది. ప్రకాశం జిల్లాలో చివరగా ఉన్నటువంటి గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల నుండి ఒంగోలు రావాలంటే సుమారు 180 కిలోమీటర్ల దూరం ఒక రోజంతా ప్రయాణం పడుతుంది. ప్రజలకు అవసరమైనటువంటి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలన్న కనీస హాస్పటల్ సౌకర్యం కూడా లేదు. రెవెన్యూ పరమైనటువంటి రికార్డులు పరిశీలించుకోవడానికి ఒంగోలు వెళ్లాలంటే సుమారుగా వేల రూపాయలు ఖర్చు అయ్యేటువంటి పరిస్థితి ఉంది. అలాగే మార్కాపురంలో ప్రాంతం పలకల తో పాటుగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఈ ప్రాంత ప్రజల జీవనోపాధి సాగిస్తున్నారు. గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దర్శి, కనిగిరి ప్రాంతాల నుండి వ్యవసాయదారులు తాము పండించుకున్నటువంటి పంటలను గుంటూరు, కర్నూలు వెళ్ళవలసినటువంటి పరిస్థితి ఉంది. మార్కాపురం అటవీ ప్రాంతమైనటువంటి నల్లమల ఫారెస్ట్ మార్కాపురం పక్కనే ఉంది. సాగర జలాలు మార్కాపురం ప్రాంతము నుండే ఒంగోలు వెళ్తున్నాయి. మిర్చి, పొగాకు, పత్తి, పండ్ల తోటలు ఈ ప్రాంతంలోనే ఎక్కువగా పండిస్తున్నారు. ప్రసిద్ధిగాంచిన పలకల పరిశ్రమ కూడా మార్కాపురం ప్రాంతంలోనే ఉన్నది. జిల్లా కేంద్రానికి అవసరమైనటువంటి అన్ని రకాల గవర్నమెంట్ ఆఫీసులు అందుబాటులో ఉన్నాయి. జిల్లా కేంద్రానికి కావలసిన అన్ని అవకాశాలు మార్కాపురానికి ఉన్నాయి. ప్రాధాన్యత కలిగిన మార్కాపురం ప్రాంతాన్ని గతంలో బ్రిటిష్ ప్రభుత్వమే జిల్లా కేంద్రంగా పరిపాలన చేసినటువంటి ఆనవాళ్లు ఉన్నాయి. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత 1964 సంవత్సరం ప్రాంతంలో మార్కాపురం పార్లమెంట్గా ఉండేది. ఇలాంటి ప్రాంతాన్ని రాజకీయ నాయకులు తమ స్వార్థం ప్రయోజనం కోసం మార్కాపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో, జిల్లా చేయడంలో వివక్ష చూపించడంతో అన్ని రకాల సౌకర్యాలు, వనరులు ఉన్న వెనుకబడిన ప్రాంతంగా మార్కాపురం ప్రాంతం ఉంది. మార్కాపురం ప్రాంతం ఏ రకంగా చూసిన జిల్లా అవ్వడానికి అన్ని రకాలైనటువంటి అవకాశాలు ఆర్థిక వనరులు అవసరమైనటువంటి ఆఫీసులో ఉన్నప్పటికీ ఈ




ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడంలో ఇక్కడున్నటువంటి స్వార్థపూరిత రాజకీయ నాయకుల కారణంగానే జిల్లాగా ఏర్పడలేదు. మార్కాపురం ప్రాంతాన్ని జిల్లా ప్రకటించడం వల్ల నిధులు పెరగటం, వనరులను ఉపయోగించుకొనే అవకాశం ఉంటుంది. జిల్లా కేంద్రం పశ్చిమ ప్రాంత ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. అన్ని రకాల వసతులు కల్పించి మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని ప్రకాశంజిల్లా 14వ మహాసభ డిమాండ్ చేస్తుంది.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసు డ్రోన్ కెమెరాతో గట్టి నిఘా



**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు త్రీ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో 15 ఒపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు.జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో నేర నివారణే లక్ష్యంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు.

ఈ సంధర్బంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని బిర్లా జంక్షన్ వద్ద చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై డ్రోన్ కెమెరా ద్వారా గట్టి నిఘా ఉంచారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 15 మందిని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు, కర్నూలు త్రీ టౌన్ పోలీసులు కలిసి అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం పర్యవేక్షణ నిఘా కొనసాగుతుందని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కర్నూలు త్రీ టౌన్ ఎస్సై మన్మధ విజయ్, ట్రాఫిక్ ఎస్సై రెహమాన్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్ పాల్గొన్నారు.



## సురేష్ భవాని ఆధ్వర్యంలో ఎం.సీ. మధుబాబు 41 సంవత్సరాలు నిర్విరామంగా భవాని మాలధారణ చేసిన సందరరేగా ఘనంగా సన్మానం.

**నంద్యాల ప్రతినిధి:- డిసెంబర్ 16పల్లె వెలుగు**

నేటి రోజు స్థానిక శ్రీ జంబులా పరమేశ్వరి దేవస్థానం నందు భవాని మాలాధారులు మరియు సురేష్ భవాని ఆధ్వర్యంలో ఎం.సీ.మధుబాబు గురుభవాని ని 41 సంవత్సరాలు నిర్విరామంగా మాలాధారణ చేసిన సందరరేగా ఘనంగా సన్మానించి భవాని పూజ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. 1980 సంవత్సరం ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం విజయవాడ నందు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జయేంద్ర సరస్వతి ఆశీస్సులతో శ్రీ రాచకొండ కామేశ్వరమ్మ భవానీ దీక్ష ప్రారంభించడం జరిగిందని అప్పటినుండి ఆ తల్లి కనకదుర్గమ్మ ఆశీస్సులతో భవాని దీక్ష దిగ్విజయంగా ప్రారంభమై మండల దీక్ష 41 రోజులు నియమ నిష్టలతో దీక్ష పూర్తి గావించి విజయవాడ అందలి ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి చండీయాగం, పూరా?హుతి యందు పాల్గొని మాలా విరమణ చేయుదురని గురు భవాని ఎం సి..మధు బాబు తెలియపరచడమైనది అలాగే నేటి అత్యంత ప్రీతికరమైన పౌర?మిని పురస్కరించుకొని భవానీ మాలాధారణ వేసిన దీక్షాపరులు తల సేమియా చిన్నారుల మరియు గరిణీ మహిళల కోసం మెగా రక్త దాన శిబిరం నంద్యాల బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాల అకాడమీ రవీంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం జె ఎఫ్ ఎల్ ఎన్ జి వి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ 41 సంవత్సరాలు నిర్విరామంగా దీక్ష గావించిన మధు బాబు గురు భవాని సన్మానించి ఇంత అకుంచిత నిబద్ధతతో తను దీక్ష గావించి ఎన్నో వేల మందితో భవాని మాలా ధారణ గావించిన గురు భవాని చిరస్మరణీయుడని అలాగే రక్త నిల్వలు పూర్తిగా తగ్గిన నేడు భవాని మాలాధారణ భక్తులు రక్తదానం నందు విరివిగా పాల్గొనడం ఎంతో అభినందనీయమని వారిని



అమ్మవారు సర్వదా తన కృపాకటాక్షములతో వృద్ధిలోకి తెచ్చునని రక్తదానం చేసిన ప్రతి భవానిని ప్రశంసించడం అయినది. ఈ కార్యక్రమంలో సురేష్,ఎం. సి. మధుబాబు గురు భవాని ఎం జి ఎఫ్ ఎల్ ఎన్ జి వి.రవీంద్రనాథ్ రెడ్ క్రాస్ డి.దస్తగిరి ఆర్ అండ్ బి రిటైర్డ్ పి.లక్ష్మయ్య మాజీ కౌన్సిలర్ మున్నయ్య, కన్నమ్మ, లెజెండ్. శ్రీను నంద్యాల బ్లడ్ బ్యాంక్ అచ్చు,భవాని మాలాధారులు పాల్గొన్నారు.

## పిఎంజే జ్యువెల్స్ నంద్యాల నుండి శుభాకాంక్షలు,

పిఎంజే జ్యువెల్స్ సమర్పించు వివాహ మరియు ఓణీల ఫంక్షన్ ఆభరణాల అతి పెద్ద ఎగ్జిబిషన్,

ఈ యొక్క ప్రత్యక ప్రదర్శనకు మేము మిమ్మల్ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

ప్రతి రెండున్నర లక్షల కొనుగోలు పై ఒక బంగారు నాణాన్ని పొందండి

**సంప్రదించవలసిన** : 7702753838, 7702322688




## రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా.

**బేతంచెర్ల డిసెంబర్ 15 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం పెండెకల్ గ్రామంలోని రైతులతో ఆదివారం నాడు డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సమావేశం నిర్వహించారు. రైతులను ఆదుకోవడంలో మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు చిత్త శుద్ధితో పనిచేయుచున్నాడని అన్నారు.ఎంతో అనుభవం ఉన్న మన ముఖ్యమంత్రి రైతులు, ప్రజల కిచ్చిన అన్ని హామీలను దశల తప్పక నెరవేర్చుతారని, మన కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. డోన్ నియోజక వర్గం బేతంచెర్ల, డోన్, ప్యాపిలి రైతుల, ప్రజల కొరకు నిరంతరం కృషి చేస్తానని ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు.



## పదో తరగతి విద్యార్థుల కోసం ప్రతిభా నగదు పురస్కారాలు : బిసి రాజారెడ్డి

**నా తల్లిదండ్రులు కీ. శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం**

**బనగానపల్లె నియోజకవర్గ విద్యార్థులు నంద్యాల జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే విద్యార్థికి రూ. 100000 (లక్ష రూపాయల) నగదు బహుమతి**

**మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు విద్యార్థికి రూ. 50,000 నగదు బహుమతి**

**ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోండి : బిసి రాజారెడ్డిలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకే ప్రతిభా పురస్కారాలు**

**నంద్యాల జిల్లా బ్యూరో :-బనగానపల్లె నియోజకవర్గం :-డిసెంబర్ 16పల్లె వెలుగు** పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు అందజేయాలని నిర?యించినట్లు బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. తల్లిదండ్రులు కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు ప్రతియేటా అందజేస్తున్నామన్నారు. 2022 విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బిసి రాజారెడ్డి తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా బనగానపల్లె నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నంద్యాల జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే సదరు విద్యార్థికి రూ. 100000 (లక్ష రూపాయల) నగదు బహుమతి, బనగానపల్లె నియెజకవర్గంలోని ఆయా మండలాలకు సంబంధించి మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 50,000 నగదు బహుమతి అందిస్తామన్నారు. బనగానపల్లె నియోజకవర్గం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్, ఉర్దూ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో చదువుతూ 10వ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే వారికి రూ. 50 వేలు నగదు పురస్కారం అందించి సత్కరిస్తామన్నారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గ విద్యార్థులు నంద్యాల జిల్లా స్థాయిలో ఎవరైనా ప్రథమ ర్యాంకు సాధిస్తే వారికి లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రధానం చేసి సత్కరిస్తామని తెలియజేశారు. మండల స్థాయి , జిల్లాస్థాయిలో ఒకే మార్కులు (ఫస్ట్ ర్యాంకు) ఒకరి కంటే ఎక్కువ మంది సాధించినా వారందరికీ కూడా నగదు ప్రతిభా పురస్కారం అందజేసి సత్కరిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో

చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని బిసి రాజారెడ్డి తెలిపారు. మాజీ రాష్ట్రపతి, ప్రముఖ సైంటిస్ట్ అబ్దుల్ కలాం , ఇంజనీర్ల పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఎంతోమంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. వారికి తన వంతు బాసటగా నిలిచేందుకు ఈ నగదు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నామని తెలిపారు. పదో తరగతి



విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయి, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాల్లో నిలిచి నగదు పురస్కారాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. బనగానపల్లె నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నగదు ప్రతిభా పురస్కారాలకు సంబంధించి విద్యార్థులకు వివరించి వారు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఐఎన్ పక్కీరా రెడ్డి, రోటరి క్లబ్ సభ్యుడు బలరామయ్య , రిటైర్డ్ టీచర్ నాగపుల్లయ్య , విష?వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రపంచాన్ని ఆదర్శం బ్రహ్మనంద చారి



**నంద్యాల జిల్లా బ్యూరో :- బనగానపల్లె :-డిసెంబర్ 16పల్లె వెలుగు** బనగానపల్లె మండలం స్థానిక రామాలయం నందు శ్రీ జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జే ఎస్ ఎస్ బ్రహ్మనంద చారి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి కాలజ్ఞాన విశిష్టత భక్తి భావనపై కృషి చేసిన టీవీ కొండలరావు కేఈ వెంకటసుబ్బయ్య గౌడ్ సన్మాన కార్యక్రమం కాలజ్ఞాన విశిష్టత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ముందుగా బ్రహ్మంగారి చిత్రపటానికి పూలమాల వేసిన బ్రహ్మనంద చారి అనంతరం సదస్సును ఉద్దేశించే బ్రహ్మనందచారి మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రపంచానికి ఆదర్శమని జరిగేది జరగబోయేటివి రెండు తెలిపిన దేవాది దేవుడు వీరబ్రహ్మేంద్రస్వామిని బ్రహ్మంగారి ఆరాధన జయంతులు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఒక జిల్లాకు గాని ఒక యూనివర్సిటీ కి గాని ఆయన పేరు పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బ్రహ్మండచారిజ్ఞప్తి చేశారు రవ్వల కొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని చింతమాను మఠం నేలమట్టం బ్రహ్మంగారి దేవాలయాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అనంతరం భక్తి భావనపై కృషి చేస్తున్న టీవీ కొండలరావు కెవి వెంకటసుబ్బయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాసులు భాషా సంఘం అధ్యక్షుడు రాజు సాకలి బాలన్న పెద్దయ్య భక్త బృందం పాల్గొనడం జరిగినది.

## చిరస్మరణీయుడు పొట్టి రాములుపొట్టి రాములు 72వ వర్ధంతి సందర్భంగా నివాళులు



### మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి పల్లె వెలుగు డిసెంబర్15:- ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి యైన మహాపురుషుడు పొట్టి రాములు, ఆంధ్రులకు చిరస్మరణీయుడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు పొట్టి శ్రీరాములు 72 వ వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల సంజీవనగర్ గేట్ నందుగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఆదివారం నివాళు లర్పించారు

ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన పొట్టి శ్రీరాములు అమరజీవిగా తెలుగు ప్రజల హ ృదయాల్లో నిలిచిపోయాడన్నారు ఆయన మహాత్మా గాంధీ బోధించిన సత్యం అహింస హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు శ్రీరాములు అని కొనియాడారు. పొట్టి శ్రీరాములు 1930 లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించాడని వివరించారు. తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడు సార్లు జైలు శిక్ష అనుభవించాడని చెప్పారు ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకుని, అమరజీవి అయ్యాడని తెలిపారు మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19 న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడని స్పష్టం చేశారు.



డిసెంబర్ 15 న శ్రీరాములు ఆత్మార్పణ చేశారని చెప్పారు శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్నాడు తర్వాత కర్నూలు రాజధానిగా 1953 నవంబర్ 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ప్రభుత్వ అధికారులు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆమరణ నిరాహా దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి



నంద్యాల ప్రతినిధి పల్లె వెలుగు :-డిసెంబర్ 15 ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహా దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి నేడు ఆయన 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేస్తే ఆయనను కనీసం పట్టించుకోలేదని ఆనాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూపై అలాగే మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాల్ ఆచారిపై చాలా విమర్శలు వచ్చాయి ఆనాడే భావితరాల కోసం ఆలోచించి తెలుగు రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల జిల్లా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ టిడిపి కౌన్సిలర్ మరియు ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కండే శ్యాంసుందర్ లాల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహేష్ నంద్యాల జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా ఆర్యవైశ్య సంఘం సభ్యులు నంద్యాల జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బొంగరపు ధనుంజయ్ మరియు మహిళా మండలి సభ్యులు తదితరులు అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళులు అర్పించారు

## ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీని సందర్శించిన ఎన్ఎండి ఫిరోజ్







నంద్యాల ప్రతినిది పల్లె వెలుగు డిసెంబర్ 15:-

నంద్యాల స్థానిక ఎస్సార్ బీసీ కాలనీ పక్కన ఉన్న ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సందర్శించారు అక్కడ ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు

ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత పాలకులు ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీని విస్మరించారని అక్కడ నివసిస్తున్న ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులకు సమస్యలు తెలియజేయగా వాటిని నాకు తెలియజేయడం జరిగిందని అక్కడ ఉన్న రేషన్ సమస్య , వీధిలైట్ల సమస్య , కరెంట్ బిల్లు సమస్య లను తీర్చడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు . గతంలో ఇక్కడికి రేషన్ రాకుండా ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఇక్కడికి రేషన్ ను తీసుకురావడం జరిగిందని అలాగే గతంలో కరెంటు పోల్స్ లేకుండా ఉంటే కరెంటు పోల్స్ వేపిచ్చి వాటికి వీధి దీపాలను వేయడం జరిగిందన్నారు అలాగే కరెంటు బిల్లు కట్టడానికి నంద్యాల టౌన్ కి రాకుండా అక్కడికే వచ్చి కట్టించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు అలాగే కాలనీ వాసులు అడిగిన రోడ్డు సమస్యను మంత్రిగారి ద ృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో 38 వ వార్డు టిడిపి ఇంచార్జి దేరెడ్డి శివ నాగిరెడ్డి , కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , మిద్దె చిన్న హుసేని , బుగ్గ రాముడు , ఇసుక చాంద్ , గోవిందు నాయుడు , దస్తగిరి , మరాఠి సూరి మరియు ఎస్పీవై రెడ్డి కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు




నంద్యాల ప్రతినిధి పల్లె వెలుగు డిసెంబర్ 15:- నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో టౌన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు

సందరరేగా డిఎస్పీ గారు మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది

పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం చేసిన ప్రాణ త్యాగం మరువలేనిది

ఆంధ్ర రాష్ట్రం అవతరించక ముందు మనం మద్రాసీయులంగా పిలవబడే వాళ్ళం అక్కడి నుండే పరిపాలన జరిగేది

మన తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు 1952 సంవత్సరంలో అక్టోబర్ నెలలో బురుజు సాంబమూర్తి గారి ఇంటి వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది

సుమారు 56 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేయడం జరిగింది

ఆయన చేసిన ప్రాణ త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి మనమందరం ఆంధ్రులముగా పిలవబడుతున్నామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో డీఎస్పీ పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ నాగభూషణం శ్రీనివాసులు లు సిబ్బంది పాల్గొన్నారు

## సాగునీటి స్థానాలు ఏకగ్రీవమైన సభ్యులను అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్







నంద్యాల ప్రతినిధి పల్లె వెలుగు డిసెంబర్:-15

నంద్యాల నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులను డైరెక్టర్లను , టీసీలు ను టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అభినందించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గెలుపొందిన అధ్యక్షులు , ఉపాధ్యక్షులు , టిసీలు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## నీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులను సన్మానించిన మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్.



శిరివెళ్ల (కామినేని పల్లె) మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్ %ఔౌా% 28 బ్లాక్ పరిధిలో నీటి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన సంగిరెడ్డి నాగేశ్వర్రెడ్డి గారిని ఉపాధ్యక్షులుగా ఎన్నికైన లక్క ఆనందరావు లను పూల మాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందరరేగా బ్రదర్ లక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ నీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారు రైతుల పంట పొలాల రస్తాలు, పంట కాలువల అభివ ృద్ధితోపాటు తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు. శిరివెళ్ల మండల పరిధిలో అత్యంత ప్రధానమైనటువంటి 28వ బ్లాక్ కింద పచ్చని పంట పొలాలు రెండు కార్లు సిరి సంపదలు పండే విధంగా ఆయకట్టును తయారు చేయాలని బ్రదర్ లక్కా అనిల్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు

## ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ శ్రద్ధాంజలి ఘటించిన డోన్ డివిజన్ యూటీఎఫ్



పల్లె వెలుగు డిసెంబర్ :15 పట్టణం, పాతపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో అకాల మరణం చెందిన ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ డోన్ డివిజన్ యూటీఎఫ్ నాయకులు, వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందరరేగా నంద్యాల జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు, జిల్లా కార్యదర్శి నరసింహా రెడ్డి మాట్లాడుతూ షేక్ షాబ్జీ యూటీఎఫ్ రాష్ట్ర పూర్వఅధ్యక్షునిగా, ప్రస్తుత ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ గా ఎన్నికై, అతి తక్కువ సమయంలోనే ఎన్నో సమస్యల్ని పరిష్కరించడానికి క ృషి చేసిన అపర భగీరథుడు అని కొనియాడారు. రాష్ట్రంలో యూటీఎఫ్ కార్యకర్తలను, నాయకులను ఉత్తేజ పరిచి, ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో తన వంతుగా క ృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఉద్యమంను ఉధ ృతం చేయడంలో తనకు తానే సాటి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, బాలరంగారెడ్డి, భాస్కర రెడ్డి,లతీఫ్, సంజీవరెడ్డి ,సర్వఘ్న మూర్తి, చంద్రమోహన్,అంజనప్ప, రాజాకుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమర జీవి పొట్టి రాములు వర్ధంతి - జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప




నంద్యాల ప్రతినిధి పల్లె వెలుగు డిసెంబర్ 15 ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు ఆద్వర్యంలో అమర జీవి పొట్టి రాములు వర్ధంతి కార్యక్రమం స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగినది. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశం లో భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఊపిరి పోసింది పొట్టి రాములు అని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఆమరణ నిరహార దీక్ష లో భాగంగా నేటి దినం వారు ప్రాణాలు అర్పించడం జరిగింది అని, వారి నాటి పోరాట ఫలితమే దేశంలో మాత ృ భాష మాట్లాడే వారికి భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని, పొట్టి రాములు పోరాట ఫలితమే నేటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడం జరిగింది ఇతర రాష్ట్రాలలతో కలిసి ఉన్నప్పుడు తెలుగు ప్రజలు స్వేఛగా జీవించడం కష్టంగా ఉండేది ఇప్పుడు ఆ పరిస్థితి తెలుగు రాష్ట్రాలలో లేదని, వారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా చేయాలని ప్రకటించడం హర్షణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్.తిరుపాలయ్య, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఫక ృద్దిన్, సంయుక్త కార్యదర్శి చంద్ర శేఖర్, సిటీ అధ్యక్షులు సత్యం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు పల్లె వెలుగు** ..నగరం లోని సంకల్ బాగ్ లో ఉన్న మున్సిపల్ బిల్డింగ్ లో వర్చువల్ క్లాస్ రూమ్ ఏర్పాటును జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.

ఆదివారం డిఇఓ శామ్యూల్ పాల్ , మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రవీంద్ర బాబు తో కలసి కలెక్టర్ వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు.. కలెక్టరేట్ లోని డీఈవో కార్యాలయం లో పదవతరగతి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వర్చువల్ క్లాస్ రూం చిన్నదిగా ఉండడంతో విశాలమైన భవనంలో ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో నగరం లోని సంకల్ బాగ్ లో ఉన్న మున్సిపల్ భవనాన్ని పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్కరికీ వర్చువల్ తరగతులు నిర్వహించేందుకు స్టూడియో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా పదవతరగతి విద్యార్థులకు వర్చువల్ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, ప్రతి పాఠశాలకు హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ కల్పించి, విద్యార్థులకు పాఠాలు బోధించడం జరుగుతుందన్నారు..మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన అనంతరం, ఇంకా మెరుగైన వసతులు కలిగిన భవనం కార్పొరేషన్ పరిధిలో ఉంటే రెండు, మూడు రోజుల్లో పరిశీలించి తెలియచేయాలని కలెక్టర్ డీఈఓను, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ తుంగభద్ర నదీ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. నదీ తీర ప్రాంతాల పరిశుభ్రత, సుందరీకరణ పై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబుకు సూచనలు ఇచ్చారు. అనంతరం హరహరి క్షేత్రం లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని, శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు సి.చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలెక్టర్ కి స్వాగతం పలికారు.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు





### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ....ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, వారి త్యాగం మరువలేనిది అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని మిని కానారేన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు..నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు.. పొట్టి శ్రీరాములు గాంధీజీ సూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన దేశ భక్తుడన్నారు.. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం అని కలెక్టర్ పేర్కొన్నారు..కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బిసి సంక్షేమ అధికారిణి వెంకట లక్ష్మమ్మ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కలెక్టర్ కార్యాలయం ఏవో విజయశ్రీ పాల్గొన్నారు..

## రహదారులపై ఆక్రమణలు తొలగించాలి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదేశాలు
### ట్రాఫిక్ నియంత్రణకు దుకాణదారులు సహకరించాలి
### యజమానులు దుకాణాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కర్నూలు పల్లె వెలుగు** ..నగరంలో రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం రైల్వే స్టేషన్ కూడలి, సంకల్ బాగ్, అశోక్ నగర్, నర్సింగరావు నగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ విస ృతంగా పర్యటించారు. అలాగే సంకల్ బాగ్ వద్ద పరిశుభ్రత పనులను, పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ దగ్గర ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తున్న అనధికార దుకాణాలు, ఆక్రమణలను గమనించిన కమిషనర్.. ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించే అనధికార దుకాణాలను, రహదారులపై అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. వీటిల్లో జనరద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో జాప్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని తొలగించాలని ఆదేశించారు. అలాగే వాణిజ్య దుకాణాల వద్ద యజమానులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మురుగు కాలువల్లో దుకాణాల చెత్తాచెదారం వేయొద్దని, నగరపాలక సంస్థకు దుకాణదారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పారిశుధ్య తనిఖీదారులు మునిస్వామి, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేనివి



### పొట్టి శ్రీరాములు వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల, నివాళులు.

**కర్నూలు పల్లె వెలుగు** .ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని , వారి ఆశయాలను , సేవలను సూర్తి గా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదామని కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్ లు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం లో ఈ రోజు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహర దీక్ష చేసి అమరుడైనారని గుర్తు చేశారు. ఆయన త్యాగం ఎప్పటికీ తెలుగు ప్రజలు మరవరాదని పేర్కోన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, ఆర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంధ్ర ప్రజల గుండెల్లో చిరస్మనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు.

### ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు72 వర్ధంతి కార్యక్రమం. ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూర్ డిసెంబర్ 15 పల్లె వెలుగు** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములని, ఆంధ్రులకు ప్రాత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం క ృషిచేసిన మహనీయుడు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మనీయుడుగా అమరజీవి పొట్టి శ్రీరాములు నిలిచిపోయారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కొనియాడారు. ఆదివారం పట్టణంలో కమీషనర్ ఎస్ బేబీ, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72 వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరజీవి పొట్టి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మనుపాడు అశోక్, చిన్న రాజు, కో ఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు మందాడి రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ముర్తు జవాలి, టిడిపి సినియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, ఆర్ట్ శ్రీను, బ్రహ్మయ్య ఆచారి,కళాకర్, బుసి గౌడ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోల్లెద్దుల రాజన్న, కాటేపోగు జాన్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్, సతీష్, ప్రవీణ్ రగడ, చిన్న వంశీ, మల్లపు ఆడివప్ప, ప్రేమ్ లాల్, సోషల్ మీడియా ప్రతినిధి పసుల శ్రీనివాసులు నాయుడు, టిడిపి కార్యకర్తలు పాలబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళులు

### ఎంపీడీవో జిఎస్ఎన్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** ...ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి, ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం నాడు పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ దీక్ష వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరి జనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం క ృషి చేసిన మహనీయుడు శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో జిఎన్ఎస్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి నాగేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిఘనంగా నిర్వహించారు

**జూపాడుబంగ్లా డిసెంబర్ 15 పల్లె వెలుగు**

జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు72 వ జయంతిని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ నాగన్న మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరణ దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని




అన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనొద్ధరణకు, జీవితాంతం క ృషి చేసిన మహనీయుడు అన్నారు.

భారీగా బిడ్డ చనిపోవడంతో జీవిత సుఖాలపై వ్యక్తి చెంది, ఉద్యోగానికి రాజీనామా చేసి గాంధీజీ మార్గదర్శకంలో పని చేసేందుకై సబర్మతి ఆశ్రయానికి చేరి ఆశ్రమ బాధ్యతలు నిర్వహించి, స్వాతంత్రోద్యమంలో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లిన స్వాతంత్ర్య పోరాటం చేసిన గాంధీయవాదన్నారు. పొట్టి శ్రీరాములు మరణాంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం... అధిక ఆదాయం





## జీవామృతమే మొక్కలకు జీవనాధారం
## 'పకృతి'కి పట్టుగొమ్మ జీవామృతం

**జూపాడుబంగ్లా డిసెంబర్ 15 పల్లె వెలుగు**
మారుతున్న కాలాను గుణంగా రైతులు సేంద్రియ పరిధిలో పక ృతి వ్యవసాయ పద్ధతిలో పంటలను రసాయనకేరువులు పురుగు మందులు వాడకుండా సాగు చేయడం ద్వారా మనుషుల ఆరోగ్యంతో పాటు భూమి, పర్యావరణం, పశుపక్ష్యాధుల ఆరోగ్యం కూడా కుదట పడుతుందని ఇప్పటికే రుజువైన విషయం. స్థానికంగా గ్రామాల్లో అందుబాటులో ఉండే ప్రక ృతి వనరులతోనే స్థానిక ప్రజలకు అవసరమైన చక్కనిఆరోగ్య దాయకమైన పంట ఉత్పత్తులను పండించుకోవచ్చును. జీవామ ృతాన్ని అందుబాటులో ఉన్న వనరులతోనే తయారు చేసుకోవడంతో పాటు పంటలకు జీవామ ృతాన్ని వాడుకునే పద్ధతులను రైతులకు సూచిస్తుంది. ఈ దశలో భూమిని తిరిగి సారవంతం చేయడం అత్యవసరం అందుకు జీవామ ృతం చక్కగా ఉపయోగపడుతుంది అన్నారు. మట్టిలో ఉన్న సూక్ష్మజీవులు నేల సారాన్ని మరియు పంటల ఉత్పాదకతను పెంచుతాయి. నేలలో ఉన్న సూక్ష్మజీవులను పెంచేందుకుజీవామ ృతం ఉపయోగపడుతుంది. జీవామ ృతం చల్లిన భూమిలో సూక్ష్మజీవులు, వానపాములు చైతన్యవంతమై అన్ని రకాల పోషకాలను పంటలకు అందించేందుకు నిరంతరం శ్రమిస్తాయి అన్నారు. జీవామ ృతం రెండు రకాలు ఒకటి ఘన జీవామ ృతం, మరొకటి ద్రవ జీవమ ృతం, ఆవు పేడ, మూత్రం, పప్పుల పిండి, బెల్లంలతో ద్రవ జీవామ ృతాన్ని ప్రతి 15లోకి ఒకసారి తయారు చేసుకుని వాడుకోవాలి. ఘనజీవామ ృతాన్నిఅనుకూలమైన ఎండాకాలంలోతయారు చేసుకోవాలి.

ొ ద్రవ జీవామ ృతాన్ని తయారు చేసే విధానం- మొదట డ్రమ్ములో 200 లీటర్లు ( సుమారు 15 బిందెలు) నీటిని తీసుకొని దానిలో పది లీటర్ల ఆవుమాత్రం తీసుకోవాలి, తర్వాత 10 కేజీల ఆవుపేడను, రెండు కేజీలు పప్పు దినుసుల పిండిని మరియు రెండు కేజీల బెల్లంనికూడా డ్రములో వేసి కలుపుకోవాలి. పుట్టుమన్నుని గంపెడు కలుపుకోవాలి. ఈ పదార్థాలు అన్నింటిని కలిపి నీటిలో 48 గంటలపాటు ఉంచాలి. ప్రతిరోజు రెండు మూడు సార్లు కర్రతో కుడి వైపునకు తిప్పాలి.

ొ వాడే విధానం:8-10 రోజుల్లో గా జీవామ ృతాన్ని 1:10 నిష్పత్తిలో మొక్కలు చెట్ల పొదలలో వేయవచ్చును.లేదా పిచికారి చేయవచ్చు అన్నారు.

ొసేంద్రియ ఎరువుల తయారీ : వేప, జిల్లేడు, ఉమ్మెత్త, గన్నేరు, ఆయిలాకు, అడవి ఆముదము,, సీతాఫలం ఆకు, కలబంద, పొగాకు పొడి, పచ్చిమిర్చి, సున్నం, ఐదు లీటర్ల ఆవు మూత్రము, 10 కేజీల ఆవు పేడను పది రోజులపాటు మరుగు పెట్టాలి. మరిగిన తర్వాత రసాయన్ని తీసి పంట చేన్లో పిచికారీ చేస్తూ మంచి దిగుబడి పొందుతారు. జీవామ ృతాన్ని తయారు చేసే విధానం: డ్రమ్ములో 200 లీటర్ల నీటిలో ఈ పదార్థాలన్నింటిని కలిపి నీడలో 48 గంటల పాటు ఉంచాలి. ప్రతిరోజు రెండు మూడు సార్లు కర్రతో కుడి వైపునకు తిప్పాలి. 200 లీటర్ల జీవామ ృతం ఎకరానికి సరిపోతుంది. ఇలా కలిపినజీవామ ృతం 48 గంటల తర్వాతవాడకానికి సిద్ధమవుతుంది. అప్పటినుంచి 9 నుంచి 12 రోజుల మధ్య సూక్ష్మజీవుల వ ృద్ధి అధికంగా ఉంటుంది. కాబట్టి ఆ రోజుల్లో వాడుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. జీవామ ృతం ద్వారా భూమిలో సూక్ష్మజీవులు, వానపాములు అధికంగా అభివ ృద్ధి చెందుతాయి. తద్వారా భూసాయం పెరగడానికి దోహదపడుతుంది.

భూమికి పక ృతి సాగుతో మేలు: భూమికి పర్యావరణానికి మేలు జరుగుతుందని వివరించారు. కలుస్తాం అవుతున్న గాలి, నీరు, మట్టి , వాతావరణాన్ని రక్షించుకునేందుకు ఈ పద్ధతి మేలు అయినది అని తెలిపారు. పండ్లు ఆకుకూరలు తోటలు సాగులో ప్రయోగాత్మంగా అంతర్ పంటలు సాగును రైతుల సహకారంతో కొనసాగిస్తున్నారు. పక ృతి వ్యవసాయం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. భూసారం మెరుగుపడుతుంది. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్యమైన ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి. భవిష్యత్తులో ఎక్కువ శాతం రైతులు పక ృతి సేద్యం విధానంలో పంటలు పండించేలా చైతన్యం పరుస్తున్నాము. ఈ కార్యక్రమంలో యం. రాధిక, ఎస్. పార్వతి, ఎన్. వెంకట శేషమ్మ, జె. జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ గ్రేడింగ్ లో ప్రతిభ చాటిన శ్రీసుధ విద్యార్థులు




**డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :15** పట్టణంలో శ్రీ సుధా సి బి ఎస్ ఈ ప్రాంగణంలో సి కోకాయ్ కరాటే ఇంటర్నేషనల్ ఇండియా నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సీనియర్ కరాటే మాస్టర్ రామాంజనేయులు, ఎగ్జామినర్ గా బెల్ట్ గ్రేడింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్స్ స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు పాల్గొని ఎల్లో బెల్ట్ లో చక్రధర్, వేదాన్ష్, పీయూష్ మహీధర్, జాహ్నవి, స ృజన,ద్రాక్షాయిని, శ్రీ ప్రియసాగర్, మోక్షజ్ఞ తేజ,ఆరెంజ్ బెల్ట్ లో సుధీర్, అశ్వద్, గ్రీన్ బెల్ట్ లో సాయి చరణ్, భాను ప్రకాష్, బాలాజీ, అభినయ, సాయి కీర్తన, సిరి చందన,, పర్పుల్ బెల్ట్ లౌక్య, అసిఫా,బ్లూ బెల్ట్ లో హిమ తేజ, అభిరాం,చరణ్ తేజ, నవదీప్ బ్రౌన్ బిల్ట్ లో నిఖిల్, చరణ్, రాజేష్ సాధించారని కరాటే మాస్టర్ అభినందనలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి సందరరేగా ఘన నివాళి



**వెలుగోడు డిసెంబర్ 15 పల్లె వెలుగు :** అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందరరేగా వెలుగోడు పట్టణంలోని శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన వెలుగోడు టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్ ఖాన్ గారు, జనసేన నాయకులు షాలుబాషా , వైశ్య సంఘం నాయకులు, గొల్లమయా, రాము, సంజీవయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# హెూసన్న మందిరం ను సందర్శించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల.







## గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు - నూతన హెూసన్నా మినిస్ట్రీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల. క్రిస్మస్ మరియు నూతన సంవత్సరశు భాకాంక్షలు ఎంఎల్ఎ. కోట్ల.

**బేతంచెర్ల డిసెంబర్ 15 పల్లె వెలుగు** . బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేటలో ఉన్న హెూసన్నా మందిరం( చర్చి )నందు ఆదివారం నాడు మిని క్రిస్మస్ వేడుకలు ఆ మందిరం ఫాస్టర్ సామ్యు యేలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంనకు డోన్ ఎంఎల్ఎ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఆయనను ఫాస్టర్ మరియు సంఘ సభ్యులు పుష్పగుచ్చం అందించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ క్రీస్తు చూపించిన మార్గంలో శాంతి, సమాధానం లో సమాజంలో మెలగాలని సందేశం ఇచ్చారు. అనంతరం మిని క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ప్రారంభించారు,2025 సంవత్సరం హెూసన్నా మినిస్ట్రీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. తెలుగు దేశం పార్టి క్రిష్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటే స్వామి దాస్,క్రిష్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు,నంద్యాల జిల్లా ఎస్సి సెల్ అధికార ప్రతినిధి పిడతల రూబెన్ మంచినీళ్ల సుమంత్ మరియు హెూసన్న చర్చి నిర్వహణ భాద్యులు ఈ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో భాగ స్వాములయ్యారు.ఈ క్రిస్మస్ వేడుకలలో బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, సీనియర్ నాయకులు కాకర్ల తిరుమలేష్ చౌదరి, ఉన్నంచంద్ర శేఖర్ రెడ్డి,రామ్మూర్తి, నంద్యాల మధు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, హెూసన్నా చర్చి సభ్యులు ఆందరూ కలిసి, క్రిస్మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జడ్పీ హైస్కూల్లో ఘనంగా అమరజీవి పొట్టి వ వర్ధంతి కార్యక్రమం-:



**పాములపాడు డిసెంబర్ 15 పల్లె వెలుగు-** పాములపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందరరేగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బి.గోపాల్, ఉపాధ్యాయులు దామరేకుల.రవి, ఎస్సీ బాలికల వసతి గ ృహం వార్డెన్ అనిత లు పూలమాలలు వేసి , ఘనంగా నివాళలు అర్పించడం జరిగింది. ఈసందరరేగా హెడ్మాస్టర్ బి.గోపాల్,ఉపాధ్యాయులు దామరేకుల.రవి, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ అనిత లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారి జీవిత చరిత్రను, ఆయన సేవలను ,తెలుగువారి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన ప్రాణత్యాగాన్ని విద్యార్థులకు వివరించారు.పొట్టి శ్రీరాములు 16-3-1901 సంవత్సరం నెల్లూరులో జన్మించారన్నారు. ఆయన మద్రాస్ నగరంలో19/10/1953వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 58రోజులు ఆకలితో అలమటించి 15-12-1952 తేదీన మరణించడం జరిగిందన్నారు. నాడు ఆయన ప్రాణత్యాగం ఫలితమే ఈనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడిందన్నారు. ప్రాణత్యాగం చేసిన ఆయనను అమరాజీవిగా కొనియాడాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురష్కరించుకుని ప్రతి సంవత్సరం "ఆత్మార్పణ దినం"గా జరుపుకోవాలని ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుత్యాగం చిరస్మరణీయం,

**ఆత్మకూరు డిసెంబర్15 పల్లె వెలుగు**
ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడితేనే ఆంధ్రుల సంక్షేమ అభివ ృద్ధి సాధ్యమని భావించి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని ఏవో ఉమ్మర్ జూనియర్ అసిస్టెంట్ కళ్యాణ్ రెడ్డిలు అన్నారు, ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆంధ్రుల అభ్యున్నత కోసం ఎంతో పాటుపడిన మహా వ్యక్తి అమరజీవి అని అన్నారు, ప్రత్యేక ఆంధ్ర తోనే సంక్షేమ ఫలాలు ఆంధ్రులకు అందుతాయని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు, ఆయనను ప్రతి ఒక్కరూ స్మరించుకొని ఆయన బాటలో నడవాలని అన్నారు, పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని అందుకు ఇప్పటికే అందరి హ ృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు,ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ జి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



## నిశ్చితార్థం కు హాజరైన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :15** ఆదివారం ఉదయం పొద్దుటూరు లో వాసవి ఫంక్షన్ హాల్ నందు పెళ్లి కుమారుడు:లోకేశ్వర్ రెడ్డి,పెళ్లి కుమార్తె:లక్ష్మి నికిత వారి నిశ్చితార్థం కు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ కుమార్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# రైతన్నల సమస్యల ఉద్యమంపై ఉక్కు పాదం మోపడం అమానుషం.

### వై నరసింహులు.
### అఖిల భారత రైతు కూలీ సంఘం
### రాష్ట్ర ఉపాధ్యక్షులు.



నందికొట్కూర్ డిసెంబర్ 15 పల్లె వెలుగు పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో రైతాంగం పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని హర్యానా పోలీసులు అడ్డుకోవడం ఆటంకాలు సరి కాదని, ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నరసింహులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నరసింహులు మాట్లాడుతూ శంభు సరిహద్దు దాటేందుకు ప్రయత్నించిన రైతులపైబాష్ప వాయువు ప్రయోగించి జల ఫిరంగులతో రైతులను చెల్లాచెదురు చేయడంపై ఆయన మండిపడ్డారు. 17 మంది రైతులకు తీవ్ర గాయాలయ్యాయి ఉధ ృత పరిస్థితి ఏర్పడడం అవమానించమన్నారు. ఈనెల 17వ తేదీ వరకు అంబాల పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపి వేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం రైతాంగం వ్యతిరేక వైఖరి స్పష్టం అయిందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కును నిరాకరిస్తూ బిజెపి పాలిత ప్రభుత్వాలు పోలీసుల ద్వారా రైతాంగం పై ఉక్కు పాదం మోపుతున్నారని ధ్వజమెత్తారు. తమ గళాన్ని వినిపించడానికి ఢిల్లీ వస్తుంటే అడుగడుగునా ప్రతిబంధకాలతో అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు రైతుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారణకై అణిచివేతకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం గోపాల్ .అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శివ. బి ఎల్ల నాయుడు .ఆర్ పుల్లన్న తదితరులు పాల్గొన్నారు

## వెలుగోడులో టిడిపి సభ్యత్వ నమోదు



వెలుగోడు డిసెంబర్ 15 పల్లె వెలుగు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు వెలుగోడులో టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డాక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 19వ వార్డులో టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు టిడిపి నమోదు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐటీడీపీ షాకీర్, జునేత్, వార్డు ఇంచార్జ్ చిన్న ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పడవ పోటీల లో పతకాలు సాధించిన నంద్యాల బాలికలకు అభినందన



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 15. పల్లె వెలుగు ):నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కెనోయింగ్, కెయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నంద్యాల పెద్ద చెరువులో జరిగిన రాష్ట్రస్థాయి పడవ పోటీలలో నంద్యాల సునీత ఒకేషనల్ కళాశాల, మదర్ థెరిసా ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన అమ్మాయిలు పతకాలు సాధించారు. డ్రాగన్ బోట్ పడవ పోటీ మిక్సిడ్ విభాగంలో వర్ష,స్పందన,తబిత మొదటి స్థానం సాధించి బంగారు పతకాలు సాధించారు. కెయాకింగ్ వ్యక్తి గత పడవ పోటీ విభాగంలో కూడా ఈ ముగ్గురు కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన వీరిని ఆదివారం కళారాధన కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో రాష్ట్ర ఐ ఎం ఎ మాజీ అధ్యక్షులు,కర్నూలు జిల్లా కెనోయింగ్, కెయాకింగ్ సంఘం వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు

డాక్టర్ రవి క ృష? క్రీడా కారులను అభినందించారు. నంద్యాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడం హర్షణీయమన్నారు. నంద్యాల లో కొన్ని సంవత్సరాల క్రితం ఈ పడవ పోటీల శిక్షణా శిబిరం నిర్వహించామని, ఇప్పుడు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం,అందులో నంద్యాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో నంద్యాల పెద్ద చెరువులో ఈ క్రీడ అభివ ృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక,యువజన, సాంస్కతిక శాఖ తరపున నూతన క్రీడా విధానం ప్రకటిం చారని,గుర్తింపు పొందిన అన్ని రకాల క్రీడల అభివ ృదికి రాష్ట్ర నూతన క్రీడా పాలసి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కిరణ్ కుమార్,ప్రిన్సిపల్ శైలజ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, కళారధన కార్య వర్గ సభ్యుడు శివ రామి రెడ్డి పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ విజయవంతం చేద్దాం



మహానంది డిసెంబర్ 15 పల్లె వెలుగు – విజయవాడలో జనవరి 5న జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ మన్నవ వేణుగోపాల్ పేర్కొన్నారు.ఆదివారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో హైందవ శంఖారావం బ్యానర్లు ఆవిష్కరించారు.అనంతరం ప్రధానకూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహానంది మండల టిడిపి అధ్యక్షుడు ఉల్లిమధు,మండల కార్యవాహ్ అడ్డగాళ్ల చంద్రుడు,ప్రముఖులు కనుమర్లపూడి రామయ్య,గద్వాల రామక ృష?డు,సంజీవ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర కోసం ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు



### -అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందరరేగా ఘన నివాళులు
### రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 15. పల్లె వెలుగు ):ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందరాన్నే పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ గేట్ దగ్గర ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందరరేగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో దేశ నాయకుల జయంతులు జరుపుకునే వారమని ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని కూడా నిర్వహించి ఘన నివాళులు అర్పించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. దేశవ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం క ృషిచేసిన వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మంత్రి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములును సూర్తే గా తీసుకొని స్వర్గీయ ఎన్. టి. రామారావు ప్రతి ఒక్క కార్యక్రమానికి ముందు తెలుగు, తెలుగు పదం చేర్చారన్నారు. మద్రాసు రాష్ట్రంలో విలీనమై వుండే తెలుగు ప్రజల కొరకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఆయన ఆత్మార్పణ ఫలితంగా కర్నూలు రాజధానిగా 1953 నవంబర్ 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆత్మార్పణ దినోత్సవంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందని ఈ మేరకు నంద్యాల పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించుకున్నామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ప్రభావంతో సత్యం, అహింస అనే ఆశయాల ప్రభావంతో స్వాతంత్రోద్యమంలో శ్రీ పొట్టి



శ్రీరాములు అనేక సంఘటనల్లో చురుకుగా పాల్గొన్నారన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగనిరతి వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిశర్పేంచిందని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 52 రెండు రోజులు కఠోర నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేశారన్నారు. ఆయన త్యాగనిరతి ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమై ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాటయ్యే అవకాశానికి నాంది పలికాయన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వారి వర్ధంతికి ఘనమైన నివాళు లర్పించడం మనందరి బాధ్యతని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఇరిగేషన్ ఎస్ఇ సుబ్బరాయుడు, డిఇఓ జనార్దన్ రెడ్డి, ఉప ఖజానా అధికారి లక్ష్మీదేవి, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, టూరిజం అధికారి సత్యనారాయణ, జిల్లా క్రీడల అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు.

### పొట్టి శ్రీరాములు చిత్ర పఠానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల.



బేతంచెర్ల డిసెంబర్ 15 పల్లె వెలుగు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు చేయాలని 52 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు 52 వ వర్ధంతి వేడుకలు బేతంచెర్ల పట్టణం లోగల ఆర్%ఉ%బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన వర్థింతి సభకు, డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై ఆయన చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయంలో, అమ్మవారిశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు, ఆయన చిత్ర పఠానికి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో ఉన్నం ఎల్ల నాగయ్య, భీమేశ్వర రెడ్డి, తిరుమలేష్, చంద్ర శేఖర్,రామ్మూర్తి,టిడిపి ముఖ్య నాయకులు మరియు నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఇబ్రహీం, కౌన్సిలర్ రామ మోహన్, ఖాజా, ఎల్లయ్య,ఆర్య వైశ్య సంఘం ముఖ్య నాయకులు గుండా గోపాల్, బి. సుబ్రహ్మణ్యం కె. రామ్మూర్తి,మధు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్లో ప్రజా వినతుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 14 . పల్లె వెలుగు :ఈ నెల 16వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్



గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)"

ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 16వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి మాజీ మంత్రి బుగ్గన నివాళులు



**డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :15** పట్టణంలోని పొట్టి శ్రీరాములు వర్ధంతి సందరరేగా డోన్ కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గౌరవనీయులు మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ జాకిర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, సింగిల్ విండో చైర్మన్ సోమేశ్ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ కురుకుంద హరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సర్దార్ వల్లభాయ్ పటేల్, అమరజీవి పొట్టి శ్రీరాములు వారి వర్ధంతి




**డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :15** పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందరరేగా వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందరరేగా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేబట్టి, డిసెంబర్ 15న అసువులు బాసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అలాగే మాట మీద నిలబడే వ్యక్తి, ముక్కు సూటిగా మాట్లాడే మనిషి, ఉక్కు మనిషి గా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, కేంద్ర హెూంశాఖ మంత్రి గా పనిచేసి, ఆరోజుల్లో సంస్థానాలను విలీనం చేసి, భారతదేశంలో వినూత్న ఆలోచనలకు అనుగుణంగా పనిచేసిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. వీరికి గుర్తు గా 182 మీటర్ల ఎత్తు ఉండే ఐక్యతా చిహ్నాం కు గుర్తు గా భారీ విగ్రహాన్ని ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ నందు ఏర్పాటు చేశారు. వీరికి భారతరత్న అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు, జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి, పూర్వ గౌరవాధ్యక్షులు బాబు, ప్రధాన కార్యదర్శి గోపాల్, సంజీవరెడ్డి, భాస్కర్ రెడ్డి, బాల రంగారెడ్డి,లతీఫ్,అంజనప్ప, సర్వజ్ఞ మూర్తి, చంద్రమోహన్,రాజా కుల్లాయప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగునీటి స్థానాలు ఏకగ్రీవమైన సభ్యులను అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల జిల్లా బ్యూరో :- డిసెంబర్ 16 పల్లె వెలుగు** నంద్యాల నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులను డైరెక్టర్లను , టీసీలు ను టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అభినందించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గెలుపొందిన అధ్యక్షులు , ఉపాధ్యక్షులు , టిసీలు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీని సందర్శించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల జిల్లా బ్యూరో :- డిసెంబర్ 16 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక ఎస్సార్ బీసీ కాలనీ పక్కన ఉన్న ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సందర్శించారు అక్కడ ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత పాలకులు ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీని విస్మరించారని అక్కడ నివసిస్తున్న ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులకు సమస్యలు తెలియజేయగా వాటిని నాకు తెలియజేయడం జరిగిందని అక్కడ ఉన్న రేషన్ సమస్య , వీధిలైట్ల సమస్య , కరెంట్ బిల్లు సమస్య లను తీర్చడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు . గతంలో ఇక్కడికి రేషన్ రాకుండా ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఇక్కడికి రేషన్ ను తీసుకురావడం జరిగిందని అలాగే గతంలో కరెంటు పోల్స్ లేకుండా ఉంటే కరెంటు పోల్స్ వేపిచ్చి వాటికి వీధి దీపాలను వేయడం జరిగిందన్నారు అలాగే కరెంటు బిల్లు కట్టడానికి నంద్యాల టౌన్ కి రాకుండా అక్కడికే వచ్చి కట్టించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు అలాగే కాలనీ వాసులు అడిగిన రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో 38 వ వార్డు టిడిపి ఇంచార్జి దేరెడ్డి శివ నాగిరెడ్డి , కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , మిద్దె చిన్న హుసేని , బుగ్గ రాముడు , ఇసుక చాంద్ , గోవిందు నాయుడు , దస్తగిరి , మరాఠి సూరి మరియు ఎస్పీవై రెడ్డి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## రుద్రవరంవిజయ పాల కేంద్రంలో మాయాజాలం

**ఒకరి పాలు మరొకరికి సర్దుతున్న సిబ్బంది.**

**నష్టపోతున్న రైతులు ఏజెంట్లు.**



**రుద్రవరం.** గ్రామీణ ప్రాంతాలలో రైతులను అభివృద్ధి పరిచేందుకు వారి నుంచి పాలు సేకరించి ఆర్థికంగా లాభపడేందుకు విజయ పాల డైరీ ప్రతి గ్రామం నుంచి ఏజెంట్ల ద్వార పాలు సేకరిస్తున్నారు. మండలంలో దాదాపు 37 సెంటర్ల నుంచి రోజుకు దాదాపు 4500 లీటర్ల పాలను సేకరిస్తున్నారు. వచ్చిన పాలను ఆయా సెంటర్ల వారీగా నమోదు చేసే ప్రక్రియలో ఒకరి కేంద్రం నుంచి వచ్చిన పాలను మరొక కేంద్రం వారికి నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాల శాతం లెక్కించే సమయంలో కూడా తేడాలు వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక వ్యక్తికి ఆదాయం సమకూర్చుపోయి మిగతా పాల ఏజెంట్లకు అన్యాయం చేస్తున్నారని కొందరు పాల సేకరణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కేంద్రానికి వచ్చే పాల నాణ్యత సక్రమంగా ఉన్నప్పటికీ ఎక్కువ తక్కువలు నమోదులు అవుతూ ఉండడంతో ఈ విషయాలను రుద్రవరం పాల డైరీ మేనేజర్ కు చెప్పిన ఆయన స్పందించడం లేదని పాల సేకరణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంప్లైంట్ చేసిన వారి పై డైరీ సిబ్బంది కట్టి కడుతున్నారు.పాల డైరీ ఉన్నత అధికారులు ఈ విషయాలపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని పాల సేకరణదారులు కోరుతున్నారు.

ఈ విషయంపై రుద్రవరం పాల డైరీ మేనేజర్ ను ఫోన్లో సంప్రదించగా ఆయన స్పందించలేదు.

## మధుబాబు గురుభవాని కి ఘన సన్మానం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 15. పల్లె వెలుగు** :నంద్యాల స్థానిక శ్రీ జంబులా పరమేశ్వరి దేవస్థానం నందు భవాని మాలాధారులు మరియు సురేష్ భవాని ఆధ్వర్యంలోమధుబాబు గురుభవాని ని 41 సంవత్సరాలు నిర్విరామంగా మాలాధారణ చేసిన సందరరేగా ఘనంగా సన్మానించి భవాని పూజ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. 1980 సంవత్సరం ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం విజయవాడ నందు కంచి కామకోటి పీఠాధిపతులు జయేంద్ర సరస్వతి ఆశీస్సులతో రాచకొండ కామేశ్వరమ్మ భవానీ దీక్ష ప్రారంభించడం జరిగిందని అప్పటినుండి ఆ తల్లి కనకదుర్గమ్మ ఆశీస్సులతో భవాని దీక్ష దిగ్విజయంగా ప్రారంభమై మండల దీక్ష 41 రోజులు నియమ నిష్టలతో దీక్ష పూర్తి గావించి విజయవాడ అందలి ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి చండీయాగం, పూరా?హుతి యందు పాల్గొని మాలా విరమణ చేయుదురని గురు భవాని మధు బాబు తెలియపరచడమైనది అలాగే నేటి అత్యంత ప్రీతికరమైన పౌర?మిని పురస్కరించుకొని భవానీ మాలాధారణ వేసిన దీక్షాపరులు తల సేమియా చిన్నారుల మరియు గర్భిణీ మహిళల కోసం మెగా రక్త దాన శిబిరం నంద్యాల బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించారు.అయినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాల అకాడమీ రవీంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ 41 సంవత్సరాలు నిర్విరామంగా దీక్ష గావించిన మధు బాబు భవాని సన్మానించి ఇంత అకుంచిత నిబద్ధతతో తను దీక్ష గావించి ఎన్నో వేల మందితో భవాని మాలా ధారణ గావించిన భవాని చిరస్మరణీయుడని అలాగే రక్త నిల్వలు పూర్తిగా తగ్గిన నేడు భవాని మాలాధారణ భక్తులు రక్తదానం నందు విరివిగా పాల్గొనడం ఎంతో అభినందనీయమని వారిని అమ్మవారు సర్వదా తన కృపాకటాక్షములతో వృద్ధిలోకి తెచ్చునని రక్తదానం చేసిన ప్రతి భవానిని ప్రశంసించడం అయినది.

ఈ కార్యక్రమంలో సురేష్,మధుబాబు గురు భవాని రవీంద్రనాథ్ రెడ్ క్రాస్ డి.దస్తగిరి రిటైర్డ్ లక్ష్మయ్య కౌన్సిలర్ మున్నయ్య, కన్నమ్మ, లెజెండ్. శ్రీను నంద్యాల బ్లడ్ బ్యాంక్ అచ్చు,భవాని మాలాధారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేము



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 15. పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో టౌన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా డిఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది.పొట్టి శ్రీరాములు గారు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం చేసిన ప్రాణ త్యాగం మరువలేనిది.ఆంధ్ర రాష్ట్రం అవతరించక ముందు మనం మద్రాసీయులంగా పిలవ బడే వాళ్ళం అక్కడి నుండే పరిపాలన జరిగేది.

మన తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు గారు 1952 సంవత్సరంలో అక్టోబర్ నెలలో బురుజు సాంబమూర్తి ఇంటి వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిం ది.సుమారు 56 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేయడం జరిగింది. ఆయన చేసిన ప్రాణ త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి మనమందరం ఆంధ్రులముగా పిలవ బడుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ నాగభూషణం శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి

### -ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 15. పల్లె వెలుగు** నంద్యాల స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడైన ఓబన్న జయంతిని 11 వ తారీకు రాష్ట్ర ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ ఆదివారం నాడు పదిన్నర గంటలకు వడ్డెర సంఘం నాయకులతో సంఘం కార్యాలయంలో సమావేశమై ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జయంతి జీవోను ఇచ్చి జనవరిలో 2025 జనవరి 11వ తారీకు జయంతిని రాష్ట్ర ప్రభుత్వము అధిక బడ్జెట్ కేటాయించి రాష్ట్రమంతా ఉత్సవాలు హంతేంత ఘనంగా నిర్వహించాలని కోరడమైనది .నంద్యాల జిల్లా శ్రీనివాస్ సెంటర్లో వడ్డే ఓబన్న విగ్రహానికి ఏర్పాటు చేసే విధంగా రాష్ట్రంలో వడ్డెరలంతా మీకు ఓట్లు వేసి వేయించడం జరిగింది కాబట్టి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ పాలకమండలితోపాటు హార్దిక చేత కలిగించాలన్నారు .ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు వేముల వెంకటేష్ గోగుల వెంకటేష్ సంపంగి పుల్లయ్య సురేష్ సుబ్రహ్మణ్యం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959